ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 30.08.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత భారతదేశం కోసం మాదకద్రవ్య రహిత యువత" అనే ప్రచారం వేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఇది యువత ఆరోగ్యం, ఆనందం, ఉజ్వల భవిష్యత్తు కోసం మనందరి సామూహిక నిబద్ధత అని ఈరోజు ప్రసారమైన మన్ కీబాత్ ప్రసంగంలో ప్రధానమంత్రి చెప్పారు.
2. పండుగలు, ఉత్సవాల సందర్భాల్లో ప్రజలు వోకల్ ఫర్ లోకల్ ను అనుసరించాలని, మన చుట్టూ ఉన్న కళాకారులు, చేతివృత్తులవారు, శిల్పకారులను గౌరవించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.
3. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను 700 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, 5 లక్షల కోట్ల రూపాయలతో బుల్లెట్ రైలు సదుపాయాలు తీసుకొస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.
4. తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

---------------------------------

**ఎంకెబి మాదకద్రవ్య రహిత యువత**

వికసిత భారతదేశం కోసం మాదకద్రవ్య రహిత యువత" అనే ప్రచారం వేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఇది యువత ఆరోగ్యం, ఆనందం, ఉజ్వల భవిష్యత్తు కోసం మనందరి సామూహిక నిబద్ధత అని చెప్పారు. ప్రధానమంత్రి తన మనసులోని మాటను ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 137 వ సంచిక ఈ ఉదయం ఆకాశవాణిలో ప్రసారం అయ్యింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వ్యసనం

దుష్ప్రభావాలు యావత్ కుటుంబం, సమాజంపై పడతాయన్నారు. ఈ బ్రుహత్కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**బైట్ - ఎంకెబి మాదక ద్రవ్యాలు**

మనదేశ చరిత్ర గురించి వినూత్న రీతిలో భారత రాజ్య అనే వెబ్ సైట్ ద్వరా ప్రచారం కల్పిస్తోన్న ముంబాయికి చెందిన కృష్ణ శేషాద్రితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ టెలిఫోన్ లో మాట్లాడారు. చరిత్రను ఆసక్తికరంగా మారుస్తున్నానని చెప్పిన క్రుష్ణ శేషాద్రిని ప్రధానమంత్రి అభినందించారు. ఈ వెబ్‌సైట్‌ను ప్రజలందరూ సందర్శించి మన ఘనమైన చరిత్ర గురించి తెలుసుకోవాలని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి తనతో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని ఈ అనుభూతిని మాటల్లో చెప్పలేనని శేషాద్రి అన్నారు.

**బైట్ - ఎంకెబి మోదీ, కృష్ణ శేషాద్రి**

ఆడపిల్లల కలలు భూమి నుండి అంతరిక్షం వైపు దూసుకుపోతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. మనదేశంలోని మిషన్ శక్తిశాట్ ద్వారా 108 దేశాలకు చెందిన 12వేల మంది విద్యార్థినులు ఉపగ్రహ సాంకేతికతను నేర్చుకోవడానికి, ఆవిష్కరణల రంగంలో పురోగమించడానికి అవకాశం పొందుతున్నారని ప్రధానమంత్రి వివరించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవమైన ఆగస్టు 23న ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో మిషన్ శక్తిశాట్ రెండవ దశ ప్రారంభమైందన్నారు. పూర్తిగా విద్యార్థినుల భాగస్వామ్యంతో నిర్మించిన ఒక ఉపగ్రహాన్ని చంద్రుని కక్ష్యలోకి పంపడానికి సిద్ధం చేస్తున్నారని తెలిపారు.

**బైట్ - ఎంకెబి మిషస్ శక్తిచాట్**

పండుగలు, ఉత్సవాల సందర్భాల్లో ప్రజలు వోకల్ ఫర్ లోకల్ ను అనుసరించాలని, మన చుట్టూ ఉన్న కళాకారులు, చేతివృత్తులవారు, శిల్పకారులను గౌరవించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని దేశ ప్రజలను కోరారు. ఏ వస్తువు అయినా కొనేముందు అవి భారతదేశంలో తయారయ్యాయో, లేదో తెలుసుకోవాలని సూచించారు. ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు 'వోకల్ ఫర్ లోకల్' అనే నినాదానికి ప్రచారం కల్పించాలని ప్రధానమంత్రి కోరారు.

**బైట్ - ఎంకెబి వోకల్ ఫర్ లోకల్**

పీఎం స్వనిధి యోజన ద్వారా దేశంలోని మహిళా చిరు వ్యాపారులు కొత్త బలాన్ని పొందుతున్నారని ప్రధానమంత్రి చెప్పారు. ఈ పథకం లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలే ఉన్నారని, దేశవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. వారికి ఉదాహరణగా ఘజియాబాద్ కు చెందిన బబితా శర్మ, బెంగళూరుకు చెందిన టి.ఎస్. నింగమ్మ గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు.

**బైట్ - ఎంకెబి స్వనిధి**

**NSD**

-------------------------------

**కిషన్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా జిన్‌గుర్తి గ్రామంలోని ఏకలవ్య ఫౌండేషన్‌లో ఈరోజు ప్రసారమైన ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వీక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

**పీటీసీ - వికారాబాద్**

--------------------------

**బీజేపీ**

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం జడ్పీ రోడ్డులోని వేదిక్ హాల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 137వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్‌చందర్ రావు పార్టీ నాయకులతో కలిసి వీక్షించారు. దేశాభివృద్ధిలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా సాగిన ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.

**పీటీసీ - హైదరాబాద్**

--------------------------------

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునః ప్రసారమవుతుంది.

-----------------------------------

**అమృత్ భారత్**

అమృత్ భారత్ పథకంలో భాగంగా 25 కోట్ల రూపాయలతో చేపడుతున్న వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్ణీత గడువు కంటే నాలుగు నెలలు ముందుగానే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 43 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ కింద ఆధునికీకరిస్తున్నామని, కాజీపేట తర్వాత వికారాబాద్‌లోనే ప్రయాణికుల రద్దీ అధికమని పేర్కొన్నారు. సికింద్రాబాద్ స్టేషన్‌ను 700 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, 5 లక్షల కోట్ల రూపాయలతో బుల్లెట్ రైలు సదుపాయాలు తీసుకొస్తామని వెల్లడించారు.

**బైట్ - కిషన్ రెడ్డి**

**పీటీసీ - వికారాబాద్**

------------------------------

**ఉద్యమకారులు**

తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఛైర్మన్ కేశవరావు, సభ్యులు

రాములునాయక్, శోభన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాంలు నిన్న ముఖ్యమంత్రితో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు..

**డెస్క్**

---------------------------------------

**కమిషనర్**

హైదరాబాద్ లోని మూసారంబాగ్ వంతెనతో పాటు నల్గొండ ఎక్స్ రోడ్స్ ఫ్లైఓవర్ పనులను జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అంబర్‌పేట్, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్‌లను కలిపే మూసారంబాగ్ వంతెన పనులు పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

**పీటీసీ - హైదరాబాద్**

-----------------------------

**శ్రీధర్ బాబు**

అంతరిక్ష సాంకేతిక పరిశ్రమ అభివృద్ధికి మౌలిక సదుపాయాలతో 'స్పేస్ సిటీ'ని అభివృద్ధి చేస్తామని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో స్కైరూట్, ధ్రువస్పేస్, కాన్‌స్టెల్లీ సహా 14 ప్రముఖ స్పేస్‌టెక్ కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

**డెస్క్**

-----------------------------

**దామోదర**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని.. ఈ ఏడాది డిసెంబరుకల్లా ప్రారంభించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

**డెస్క్**

------------------------------